## గొలుసుకట్టు చెరువులకు త్రాగు సాగునీరు.



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** వీకోట మండలం లో గత 15 సంవత్సరాల క్రితమే గొలుసుకట్టు విధానం ద్వారా కాలువలు త్రవించి చెరువులకు నీరు అందించడానికి నిర్మించిన కాలువల ద్వారా నేడు హంద్రీనీవా జలాలను వీ.కోట, రామ కుప్పం మండలాలకు మళ్లించడం.,రైతులకు త్రాగు నీరు మరియు సాగునీరుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి అపర భగీరథుడు నారా చంద్ర బాబు నాయుడు ఆశీస్సులతో, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, పలమనేరు మార్కెట్ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు చొరవతో నేడు దేశనాయని పల్లి చెరువు నుండి ప్రారంభమై వీకోట మండలం నాయకనేరి చెరువు వరకు గల సుమారు10 చెరువులు గుంటలు... గొలుసు కట్టు విధానం ద్వారా నీరు సమృద్ధిగా చేరడంపై పార్టీలకు అతీతంగా రెండు మండలాల్లోని రైతులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకు, కంచర్ల శ్రీకాంత్‌కు తదితర సీనియర్ నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## కిషన్ చంద్‌ను సన్మానించిన పాత గుంట గ్రామస్తులు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** వెదురుకుప్పం మండలం పాత గుంట పంచాయతీ గ్రామస్తులు వేపేరికొండ పైన శ్రీవల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం నూతన నిర్మాణం నేపథ్యంలో, ఆలయము నకు వెళ్లే మార్గమును ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పరచాలని మరియు ఆలయము నిర్మాణం ను సందర్శించాలని మరియు నిర్మాణములో భాగస్వామి కావాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురసాల కిషన్ చంద్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్శన కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మారేపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పాత గుంట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి షణ్ముఖ రెడ్డి, తిరుపాల్, భాస్కర్ నాయుడు, సాంబ శివారెడ్డి, గురుమూర్తి, లోకనాథం, వినాయక, ధనపాల్ శంకర్ రెడ్డి, కోటి, మునిరత్నం, శివ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జీ భారత ప్రజలకు ఇచ్చిన దసరా నవరాత్రుల కానుక



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** అన్నమయ్యజిల్లా జీఎస్టీ పన్ను విషయంలో 99 శాతం వస్తువులపై కేవలం ఐదు శాతం జిఎస్టి పన్ను మాత్రమే విధించి ఈ పన్ను విధానం నేటి నుంచి దేశమంతా అమల్లోకి రావడం హర్షనీయ మని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్రశేఖ ర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా సామాన్య మధ్యతర గతి ప్రజలకు, ఉద్యోగులకు సంవత్సరానికి 12 లక్షల వరకు పన్ను మినహాయించడం, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన,ఈ జీఎస్టీపన్ను సడలింపు విధానం దసరాపండుగ కానుకగా సామాన్య ప్రజలందరూ హర్షించడం జరుగుతుం దని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## కుప్పం సబ్-డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో తనిఖీ నిర్వహించి, రికార్డులను సమీక్షించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్.




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21** కుప్పం సబ్-డివిజన్‌కు సంబంధించి పలు రికార్డులను పరిశీలించిన ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేస్తూ కుప్పం సబ్-డివిజన్ నందు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అల్లర్లు, గొడవలకు తావుండరాదన్నారు. పోలీస్ మూమెంట్స్ బాగా పెంచాలన్నారు. అలాగే, విజిబుల్ పోలీసింగ్ ప్రతి రోజూ నిర్వహించడంపై స్పష్టమైన దృష్టి పెట్టాలి. ఇది ప్రజలలో భద్రతావగాహన పెరిగేందుకు సహాయపడుతుంది. ప్రతి గ్రామంలో, పట్టణంలో పోలీసు రాకపోకలు ఉంటే, దుష్టచర్యలు తగ్గిపోతాయి. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై మరింత కఠినంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు కఠినంగా పాటించాలన్నారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మట్కా, పేకాట వంటి వ్యాపారాలపై గట్టి చర్యలు తీసుకోవాలని,ఈ విధమైన కార్యకలాపాలు మన సమాజంలో దోపిడి, హింస పెంచేవే కాక, శాంతిని భంగం చేస్తాయి. పోలీస్ శాఖ గంజాయి, మత్తు పదార్థాలపై నిఘా ఉంచి, అవి ప్రజల ఆరోగ్యంపై పడే ప్రభావాలను అరికట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వ్యాపారాలను నియంత్రించడమే కాకుండా, మత్తు పదార్థాలపై ప్రజల అవగాహన పెంచడం కూడా అవసరమని చెప్పారు. మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చోరీలకు అడ్డుకట్ట వేస్తూనే ఇదివరకే జరిగిన నేరాలలో రికవరీలు పెంచాలన్నారు. యు.ఐ కేసులు, అనుమానాస్పద మృతుల కేసులకు జాప్యం లేకుండా పరిష్కారం చూపాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌ను పెంచాలని సూచించారు.ఈ తనిఖీలో కుప్పం సబ్-డివిజన్ డి.ఎస్పీ, పార్థసారథి, కుప్పం అర్బన్ ఇన్స్పెక్టర్, శంకరయ్య, ఎస్. బి. ఇన్స్పెక్టర్, సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంటలో విజిబుల్ పోలీసింగ్,ట్రాఫిక్ క్లియరెన్స్



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 21 :** రేణిగుంట పట్టణంలో డీఎస్పీ శ్రీనివాస రావు,రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, వారి సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిం చారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ట్రాఫిక్ క్లియరెన్స్ కార్యక్రమం చేపట్టారు. ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరి గింది.

## గుత్తివారిపల్లి పంటపొలాల్లో గుర్తుతెలియని వ్యక్తిమృతదేహం



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, సెప్టెంబర్ 21:** రేణిగుంట మండలం గుత్తివారిపల్లి గ్రామ సచివాల యం సమీపంలోని పంటపొలాల్లో ఒక గుర్తు తెలియ ని మగవ్యక్తి మృతదేహం కనిపించింది. పోలీసుల తెలి పిన వివరాల ప్రకారం, మృతుడు వయస్సు సుమారు 25-30 సంవత్సరాల మధ్య ఉండి, ఎత్తు దాదాపు 5.8 అడుగులు. చామన చాయ వర్ణం కలిగిన ఈ వ్యక్తి ముదురు నీలంరంగు ఫుల్-నెక్ బనియన్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నాడు. శరీరంపై ఎటువంటి గాయా లు కనిపించలేదని పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, మద్యం అధికంగా సేవించడం వలన డిహైడ్రేషన్ కారణంగా గాని లేదా ఇతర అనారోగ్య సమస్యల కారణంగా గాని మరణిం చి ఉండవచ్చునని పోలీసులు భావిస్తు న్నారు. ఈ సంఘట నపై వెదల్ల చెరువు గ్రామ విఆర్ఏ పి.మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహానికి సంబంధించిన పూర్తివివరాలు ఇంకా తెలి యకపోవడంతో ఆయన పేరు, చిరునామా లేదా బంధువులు తెలిసినవారు ఉంటే వెంటనే రేణిగుంట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు.

## కక్షపూరిత రాజకీయాలకు దూరంగా గువ్వల రమేష్ రెడ్డి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:**



కక్షపూరిత రాజకీయాలకు దూరంగా గువ్వ ల రమేష్ రెడ్డి, ప్రవర్తన ఉందని పలువురు అంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుంచి ఎలాంటి చర్యలకు పాల్పడ కుండా ప్రజా సంక్షే మమే ధ్యేయంగా ఆయ న పనిచేస్తున్నాడని పరిశీలకులు భావిస్తు న్నారు. ఈ క్రమంలో చౌడేపల్లి పట్టణంలో ని నడిబడ్డున ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని తొలగించకపోవ డమే గువ్వల రమేష్‌రెడ్డి తత్వమని పలువు రు అంటున్నారు. గత వైసిపి హయాంలో దివంగ త నూతన కాలువ రామకృష్ణారెడ్డి విగ్రహం వద్దఉన్న తెలుగుదేశం జెండాను వైకాపా నాయకులు తొలగించారు. అప్ప ట్లో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు అయినటువంటి గువ్వల రమేష్ రెడ్డి ఈ విషయమై అరెస్టు సైతం అయ్యారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న కాలువ పనుల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. దగ్గరుండి పనులను పరిశీ లించారు. అప్పట్లో గువ్వల రమేష్ రెడ్డి పై అక్రమంగా కేసులు బనాయించి తెలుగు దేశం జెండాను తొలగించారు. అయితే కాలువ పనుల నేపథ్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగించలేదు, కాబట్టి తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి వైసీపీ నాయకులకు మధ్య తేడా ఇదేనని బస్టాండ్‌లో చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకెళుతున్న గువ్వల రమేష్‌రెడ్డి సమకాలిన రాజకీయాలకు ఆదర్శప్రాయుడని పరిశీల కులు కొనియాడుతున్నారు.

## వైష్ణవి దేవి ఆలయంలో నేటి నుంచి దసరా మహోత్సవాలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్లలో గల స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ ప్రధానార్చకు రాలు శ్రావణి వినోద్ తెలిపారు. విశ్వావసు నామ సంవత్సర అశ్వయుజ శుద్ధ పాడ్యమి 22నుంచి అక్టోబర్ రెండు వరకు ఆల యంలో పలుకార్యక్రమాలు నిర్వహించను న్నట్లు వివరించారు. ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకు అభిషేకములు అలంకరణలతో అత్యంత వైభవంగా అమ్మవారికి దసరా మహోత్సవాలు, నిర్వహించ బడునున్నారు. 22న బాలా త్రిపుర సుందరి దేవి అలంకారము,23న గాయత్రీ దేవి, 24న అన్నపూర్ణాదేవి 25న కాత్యాయనీ దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న లలిత త్రిపుర సుందరి దేవి, 28న మహా చండీ దేవి, 29న సరస్వతీదేవి, 30నా దుర్గాదేవి, అక్టోబర్ 1న మహిషాసుర మర్దినీదేవి,2న శాకం బరీ దేవి, అలంకారాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతిరోజు తీర్థప్ర సాద వినియోగము జరుగును అన్నారు. ఒకరోజు అలంకరణకు అభిషేకమునకు భక్తులు రూ 1116 రూ చెల్లించి దసరామహోత్సవాలలో భాగస్వాములు కావాలని కోరారు. మరిన్ని వివరా లకు 6303834722 నెంబర్ను సంప్రదించాలన్నారు. భక్తులందరూ సేవ లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

## మోదీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

### తల్లిపేరుతో ఒక చెట్టు మోదీ నినాదంతో వాడవాడలా చెట్లునాటే కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** శ్రీకాళహస్తి భారతీయ జనతాపార్టీ ఆదేశాలతో ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబరు 17వ తారీఖున పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్ నేతృత్వంలో అనేక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివారం శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పలురకా ల చెట్లను నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ జీ పాల్గొన్నారు. మధుకర్ జీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టి నరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమం,స్వచ్ఛతకార్య క్రమాలు విజయ వంతంగా చేస్తున్నారని కోలా ఆనంద్ అభినందించారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా తల్లి పేరుతో ఒక చెట్టు ప్రతి మండలంలో 75 చెట్లు నాటడం జరిగినది. కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అసెంబ్లీ నియో జకవర్గంలో ప్రతిఒక్కరూ తమతల్లి పేరుతో ఒక చెట్టును నాటాలంటూ మన ప్రియతమా ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రాణవాయువు ఆరోగ్య రక్షణ కోసం విస్తారంగా చెట్లు నాటడం జరగాలని కోలా ఆనంద్ బీజేపీ నేతలు, కార్యకర్తలుకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్ జీ,రాష్ట్రఉపాధ్య క్షులు కోలా ఆనంద్, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ప్రధానకార్యదర్శి బీడీ బాలాజీ, ఉపాధ్య క్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జీపాలెం తేజోవతి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆర్. హరీష్ రెడ్డి, జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లోట్, అన్న పూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, రమణారెడ్డి, హరీష్,అయ్యప్ప, వేణు, ఆనంద్, మునిరాజ, అశోక్, అరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కర్మ క్రియ మండపంలో కనీస సదుపాయాలు కల్పించండి

### హిందూ ధార్మిక సభ్యుడు గరికపాటి రమేష్ బాబు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** శ్రీకాళహస్తి ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంకు అనేకమంది భక్తులు విచ్చేస్తూ ఉంటారు. అదేవిధంగా ఈ స్వర్ణముఖినది ఒడ్డున పిండప్రదానా లు కూడా చేస్తూ ఉంటారు. ఆదివారం మహాలయ అమావాస్య కావడంతో అనేకమంది భక్తులు విచ్చేసి పిండ ప్రదానాలు చేశారు. ఈ సందర్భంగా హిందూ ధార్మిక సభ్యుడు గరికపాటి రమేష్ బాబు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుందిన శ్రీకాళహస్తి సువర్ణముఖి నదిలో పలువురు పిండ ప్రధానం, తర్పణాలు వదిలే కార్యక్రమంను పురోహితులు శాస్త్ర యుక్తంగా సాంప్రదాయ బద్ధం గా నిర్వహించారు. స్వర్ణముఖి పుష్కర ఘాటులు పిండ ప్రదానం చేసే వారితో కిటకిటలాడింది. కానీ ఇక్కడికి విచ్చేసిన భక్తులకు సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. కనీసం పిండ ప్రధానం అనంతరం స్నానాధి కార్యక్రమాలు నిర్వహించు కోవడానికి స్నానపు గదులు ఏర్పాటు చేయకపోవడం,అదేవిధంగా బట్టలు మార్చుకోవడానికి సరైన సదుపాయం లేకపోవడంతో పలువురు మహిళలు ఇబ్బందులకు గురైనారని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భక్తులకు, స్థానిక ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

## జీఎస్టీ తగ్గింపు సర్వత్రా ప్రశంసనీయం చంద్రప్ప

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:**



శ్రీకాళహస్తి ప్రజల జీవితాలను మరింత సుల భతరం చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన తగ్గించిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వెల్లడించారు. సాధారణ వినియోగ వస్తువులపై పన్ను భారాన్ని తగ్గించే ఈ నిర్ణ యం, రోజువారీ ఖర్చులను భరించడంలో ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. జీఎస్టీ అమలుతో దేశవ్యాప్తం గా ఒకే పన్ను విధానం అమల్లోకి రావడం వల న వాణిజ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని చంద్రప్ప గుర్తు చేశారు. పన్ను విధానంలో పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గి, నల్లధనం నియంత్రణలోకి వచ్చిందని తెలిపారు. వ్యాపారులు అనవసరమైన పన్ను భారాలతో ఇబ్బంది పడకుండా సులభతరంగా వ్యాపారం కొనసాగించ గలుగుతున్నారని, అదే సమయంలో వినియోగదారులకు ధరల స్థిర త్వం లభించడం ద్వారా లాభం చేకూరుతోందని పేర్కొన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం, దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తున్న తీరును చంద్రప్ప ప్రత్యేకంగా వివరించారు. జాతీయ రహదారులు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లాంటి మౌలిక వసతుల విస్తరణలో కోట్లాది రూపాయలు వెచ్చించబడుతున్నాయని, దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని అన్నారు. పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది గృహాలు నిర్మించబడ్డా యని, కోట్లాది కుటుంబాలు గృహస్వప్నాన్ని సాకారం చేసుకున్నారని తెలి పారు. ఆరోగ్య రంగంలో అయుష్మాన్ భారత్ యోజన ద్వారా లక్షలాది పేద కుటుంబాలు ఉచి త వైద్యసేవలు పొందుతున్నాయని, జనఔషధి కేంద్రాలు ద్వారా ఔషధాలు చాలా తక్కువ ధరలకు అందుతు న్నాయని చెప్పారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్, హరిత హరి తం వంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగు తున్నాయని ఆయన గుర్తు చేశారు. రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భరోసా కల్పిం చిందని చంద్రప్ప వివరించారు. తగ్గించిన జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం మోడీ ప్రభుత్వ సంకల్పబలం, ప్రజాహిత పాలనకు మరో నిదర్శనమని చంద్రప్ప పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ నిర్ణయం, దేశ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తూ, అభివృద్ధి ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు యువత అధ్యక్షులు గురసాల కిషన్ చంద్‌ని కలిసిన స్థానిక ప్రజలు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** వెదురుకుప్పం మండలం పాత గుంట పంచాయతీ గ్రామస్తులు వేపేరికొండ పైన శ్రీవల్లి దేవ యాని సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం నూతన నిర్మాణం నేపథ్యంలో, ఆలయమునకు వెళ్లే మార్గమును ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పరచాలని, ఆలయము నిర్మాణంను సందర్శిం చాలని, నిర్మాణములో భాగస్వామి కావాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురసా ల కిషన్ చంద్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్శన కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మారేపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, పాత గుంట గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి షణ్ముఖ రెడ్డి, తిరుపాల్, భాస్కర్ నాయుడు, సాంబ శివారెడ్డి, గురుమూర్తి, లోకనాథం, వినాయక, ధనపాల్ శంకర్ రెడ్డి, కోటి, మునిరత్నం, శివ. పాల్గొన్నారు.

## స్త్రీలకు ముందస్తుగా క్యాన్సర్ పరీక్షలు

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 21:** చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి సచివాలయంలో ఈనెల 20వ తేదీ శనివారం స్వస్తినారి సశక్తి పరివారం అంటే కుటుంబంలో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబాన్నంత కాపాడుకోగలదని ఉద్దేశంతో మన ఉమ్మడి ప్రభుత్వం ఆదేశాలతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా స్త్రీలకు ముందస్తుగా క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరిగినది మరియు బిపి షుగర్ టెస్ట్ చేయించి టాబ్లెట్ ఇవ్వడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం మండల డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సచివాలయ సిబ్బంది మూడు పంచాయతీల అంగన్వాడీల సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది ద్వారా పౌష్టిక ఆహారాలు తయారు చేసి అందరికీ పంచడం జరిగినది డాక్టర్ చైతన్య కృష్ణ మాట్లాడుతూ ఈ పౌష్టిక ఆహారాలు తింటే అందరు కూడా ఆరోగ్యంగా ఉంటారని అందరికీ తెలియజేశారు.

